# నన్ను జైలుకు తీసుకెళ్ళరూ!

- ఏంతంగి రవీంద్ర శ్రీనివాస్

ఏదో ప్రమాదంలో చూపు కోల్పోయి, కొద్ది కాలం తర్వాత ఆపరేషన్ చేసి, చూపు తెప్పించి కొద్ది కొద్దిగా కళ్ళు తెరిచి చూడమంటే, ఎంతో కాలం క్రితం చూసిన ఈ ప్రపంచాన్ని చూసే ఆ వ్యక్తికి చూట్టూ వున్న పరిసరాలు ఎలా కన్పిస్తాయో అలా వుంది జైలు నుంచి విడుదలైన చందు పరిస్థితి! బాల నేరస్తునిగా జైలుకెళ్ళిన చందు, యవ్వన ప్రాయంలో బాహ్య ప్రపంచంలోకి అడుగు పెట్టాడు.

ఓవారం రోజుల క్రితం జైలరు తన వద్దకు వచ్చి–

"నువ్వు మరో వారంలో విడుదల కాబోతున్నావు బాబూ!" అంటూ తనకు వినసొంపు కాని పదాలు అభినందన పూర్వకంగా పలికాడు. అప్పట్నుంచీ తనకు మనసు మనసులో లేదు.

జైలు నుంచి విడుదలైన వ్యక్తి స్వేచ్ఛా విహంగంలా బయట పడతాడు. తాను ఫలానా తేదీన విడుదల కాబోతున్నానన్న విషయం తెలిసిన వ్యక్తి ఎంతో ఉత్కంఠగా రోజులు, గంటలు, నిమిషాలు లెక్కబెట్టుకుంటాడు.

కానీ చందూ పరిస్థితి వేరు! అతని స్థితి అగమ్య గోచరం ఇప్పుడు!

'ఎక్కడికెళ్ళాలి? ఎవరి వద్దకు వెళ్ళాలి? ఏం చేయాలి? భవిష్యత్తు ఎలా గడపాలి? తనకెవరున్నారు?' ఇవే ఇవే ప్రశ్నలు వేధిస్తున్నాయతణ్ణి. ఏ సమస్యకైనా పరిష్కారం వుంటుంది. ఎంతటి క్లిష్టమైన పజిల్‌నైనా మేధకు పదును పెట్టి పూరించవచ్చు! కానీ తన జీవితపు 'పజిల్'కు అన్నీ అచ్చు తప్పు క్లూలే.

నడిచీ నడిచీ ఎంతో నీరసంగా, తడబడే అడుగులతో ఓ పాక హోటల్ ముందు కూలబడ్డాడు చందు.

టీకి ఆర్డరిచ్చి బన్ను తెప్పించుకున్నాడు. ఆకలి.. ఆకలి..ఈ జానెడు పొట్టను తృప్తి పర్చడానికి ఇక జీవన పోరాటం సాగించాలి కాబోలు.

టీ కెటిల్ కింద మంటను చూస్తోంటే ఏదో పీడకల వంటి భయంకర జ్ఞాపకం..

దాదాపు పదిహేనేళ్ళ క్రితం అవే..అవే..మంటలు...

చేతుల్లో మొహం దాచుకున్నాడు. అరచేతుల్ని చెమట తడిపేసింది.

మంటలు..అవే జ్వాలలు..తన తల్లిదండ్రుల్ని బలి తీసుకున్నాయి. పది సంవత్సరాల క్రితం పసివాడయిన తనను అవే మంటలు ఒంటరివాణ్ణి చేశాయి.

పసితనపు గతం జ్ఞాపకం వస్తోంది చందూకు లీలగా! తరచూ అమ్మా నాన్నల సంభాషణను బట్టి వారిది ప్రేమ వివాహమని అర్ధం చేసుకున్నాడు. వారి పెళ్ళి ఇరువైపులా ఇష్టం లేనిదని, అందుకే అందర్నీ కాదనుకొని వచ్చినవారిని అందరూ వెలివేశారని, అందరినీ వారు వెలివేశారనీ అవగతం చేసుకున్నాడు చందు.

స్వతహాగా సంపన్నుడైన తన తండ్రి ఎన్నోసార్లు బయటకు వచ్చి నీరసంగా కూలబడటం, తన తల్లి ఆయన్ని సముదాయించడం చూసిన తను బేలగా అర్థించేవాడు భగవంతుణ్ణి–

'భగవాన్! నా తల్లిదండ్రులకు ఏవైనా సమస్యలుంటే తీర్చు' అని.



ఎంతో సుకుమారంగా పెరిగి వుంటాడు తన తండ్రి. 'ఆ రోజు అమ్మకోసం, అమ్మ తోడు కోసం, అమ్మను నీడలా కాచుకొని వుండటం కోసం తండ్రి ఎన్ని కష్టాలు పడ్డాడో' అవే విషయం ఇప్పుడర్ధమవుతోంది తనకు.

పట్టు పరుపుల మీద, విశాలమైన, అందమైన బంగళాలో పెరిగిన తన తండ్రి ఒక 'స్లమ్' ఏరియాలో పూరి గుడిసె వేసుకొని...వారి ప్రేమకు జోహార్లర్పించాలన్న 'జ్ఞానం' అప్పుడు తన పసి మనసుకు తెలిస్తే గదా!'

ఒక రోజు—

"సావిత్రీ! అనవసరంగా నిన్నూ, బాబునూ ఇబ్బంది పెడుతున్నానేమో!" బాధగా అన్నాడు సారథి.

"నాకోసం మీరు ఎంతో ఐశ్వర్యాన్నీ, బలగాన్నీ వదిలి వచ్చారు. పాపిష్టి దాన్ని నేను మీకు పరిచయం కాకపోయినా బావుండేది. ఈ కోర్టులు, గొడవలు మనకొద్దండీ! ఇప్పటికే మీరు వాటా కోసం కోర్టుకెక్కారని మీ తమ్ముడు ఎన్నోసార్లు అరిచాడు. ప్రాణాలతో వుంటే చాలు గానీ, దయచేసి మీ వ్యాజ్యం విరమించుకోండి!" అభ్యర్ధించింది సావిత్రి.

ఇంతలో విసురుగా వచ్చాడు ఓ వ్యక్తి.

అతణ్ణి చూసి దిగ్గున లేచి, ఆప్యాయంగా పలకరించాడు సారథి "తమ్ముడూ!" అంటూ. అప్పుడర్ధమైంది ఆ వ్యక్తి తనకు బాబాయి అని.

"ఈ ఆప్యాయతలూ, పిలుపులూ కట్టిపెట్టు. మన వంశ పరువు ప్రతిష్ఠకు సంబంధించిన విషయం కనుక చెబుతున్నా, నువ్వు కోర్టులో వేసిన దావా ఉపసంహరించుకుంటావా లేదా?" బెదిరింపుగా అన్నాడు ఆ వ్యక్తి తర్జని చూపుతూ.

"అది జరగని పని. నా భార్యా, కొడుకు భవిష్యత్తు కోసం నా వాటా నాకు దక్కాల్సిందే!" స్థిర నిశ్చయంతో చెప్పాడు సారథి.

"సరే! కచ్చితంగా రెండు రోజులు గడువిస్తున్నాను. ఆ తర్వాత ఏ పాశమూ నాలోని రాక్షసత్వాన్ని ఆపలేదు" అంటూ బయటికి దూసుకెళ్ళాడు విసవిసా.

ఆరోజే..ఆరోజే..

గతం నుంచి కొద్దిగా బయట పడ్డ చందు మరల వెనుకటి జ్ఞాపకాల్లోకి వెళ్ళాడు.

మధ్యాహ్నం వేళ..తోటి పిల్లలతో ఆడుకుని ఇంటికి వస్తోన్న తను..ఎవరో అపరిచిత వ్యక్తి తమ గుడిసెకు నిప్పంటించడం చూసి, లోపల నుంచి విన్పిస్తోన్న ఆర్తనాదాలు చెవులకు సోకుతుండగా, వగరుస్తూ ఇంటి వైపు పరుగు తీస్తున్నాడు, కేకలు పెడుతున్నాడు "అమ్మా, నాన్నా" అంటూ—గుడిశెకు నిప్పపెట్టిన ఆ వ్యక్తి ఇటుకేసి తిరిగాడు.

అతణ్ణి తన బాబాయిగా గుర్తించాడు తను.

"రేయ్! శేషం మిగిలింది. వాణ్ణి కూడా ఈ మంటల్లో విసిరేయండి" అంటూ అనుచరులను ఆజ్ఞాపించాడు బాబాయి.

ఇంతలో జనం..నీళ్ళ బిందెలతో చుట్టూ మూగారు.

ఆ వ్యక్తి..అదే తన బాబాయి.. చేతిలోని పిస్టల్ చూపుతూ జనాలను బెదిరిస్తున్నాడు. ఎవరూ అడుగు ముందుకు వేయడం లేదు భయంతో. ఏడుస్తున్నాడు తను. అందరి గుండెలూ కరిగేలా రోదిస్తున్నాడు. కానీ ఆ కసాయి గుండె కరగడం లేదు.

తనని హెచ్చరిస్తున్నారు అక్కడ మూగిన జనం—"బాబూ నువ్వక్కడే ఆగు" అంటూ.

తనను మట్టుబెట్టడానికి ఓ ఆజానుబాహుడు వడివడి అడుగులతో వస్తున్నాడు.

ఏమీ పాలుపోని వేళలో నిస్సహాయుడైన తను ఆ అపరిచిత వ్యక్తి బారినుంచి రక్షించుకోవడానికి చుట్టూ చూస్తున్నాడు. అక్కడ కట్టెలు కొట్టే గొడ్డలి కన్పించింది.

అంతే! దాన్ని చేతుల్లోకి తీసుకున్నాడు ఆ కొద్దిపాటి బరువు కూడా మోయలేని పసి వయసు తనది. మరి అంత పిచ్చి బలం ఎలా వచ్చిందో తెలియదు. సమీపిస్తున్న అతడి మీదకు దాన్ని విసి




రూ. 2,50,000 /-లు విలువగల బహుమతులను గెలుపొందండి

| | | |
|---|---|---|
| | | |
| | | |
| | | |

ప్రత్యేక బహుమతి:
హీరో హోండా
మోటార్‌సైకిల్స్ (లేదా)
ఛేతక్ స్కూటర్ (లేదా)
కలర్ టి.వి.

| | | |
|---|---|---|
| 5 | 10 | 3 |
| 4 | 6 | 8 |
| 9 | 2 | 7 |

కన్సోలేషన్ బహుమతులు:
మ్యూచువల్ బెనిఫిట్ పథకముద్వారా కెమెరా, టు-ఇన్-వన్, ట్రాన్సిస్టర్, శారీస్, రిస్ట్‌వాచ్

పోస్ట్‌కార్డ్/ ఎన్వెలప్/ ఇన్‌లాండ్ లెటర్‌పై ఉదాహరణలోవలెనే ఖాళీ గడులను గీయండి. 3 నుండి 11 వరకు గల అంకెలను ఉపయోగిస్తూ నిలువుగా, అడ్డముగా, ఏటవాలుగా ఎటుకూడినా మొత్తము 21 వచ్చేలా చూడండి. ఒక అంకెను ఒక్కసారి మాత్రమే ఉపయోగించాలి. మీ ఎంట్రీలను ఆర్డినరీ మెయిల్ ద్వారా 10 రోజులలోగా పంపండి. ముందుగా చేరిన 10 ఎంట్రీలకు టైటాన్ వాచ్ గోల్డెన్ చైన్ బహూకరించబడుతుంది.

HERO ENTERPRISES (F23)
VASUNDHARA
DELHI - 110096

రివేశాడు తను. అది గమనించిన అతడు కొద్దిగా వంగాడు. తన తల్లిదండ్రులను మట్టుబెట్టి కర్క శంగా వేడుక చూస్తున్న చిన్నాన్నను తను విసిరిన గొడ్డలి తాకుతుందని ఊహించలేదు తను గాని, ఆ వ్యక్తి గాని. అది గురి తప్పకుండా వెళ్ళి చిన్నాన్న మెడను తాకి మెడపై బలమైన గాయం చేసింది. అతడు అక్కడికక్కడే కుప్పకూలాడు.

ఇంతలో ఆఘమేఘాల మీద వచ్చింది ఫైరింజనూ, దానితో పాటు పోలీసు జీపూను!

*** *** ***

నిరాశగా, నిర్లిప్తంగా నడక సాగిస్తున్నాడు చందు నెనకటి జ్ఞాపకాల నుంచి బయటపడి.

బాల నేరస్తుల చెరసాలలో వుండగానే తెలిసింది తనకు– తన ఇద్దరు కొడుకులు ఆస్తి వ్యవహారాల గురించి బలయ్యారనీ, ఆ వేదనతో, ఆస్తి మీద విరక్తితో, తన బంగళాను ఒక విద్యాలయానికి విరాళంగా ఇచ్చి, తన ఆస్తినంతా ధర్మ కార్యాలకు నెచ్చించి వైరాగ్యంతో, మనశ్శాంతికి దూరమై తన తాత తనువు చాలించాడని.

ఇప్పుడు తనెక్కడకు వెళ్ళాలో బోధపడటం లేదు చందుకు.

ట్యాంక్ బండ్ మీదకు చేరుకుని 'శాంతి ప్రియుణ్ణి' చూస్తున్నాడు చందు. చీకటి పడిన విషయమే అతనికి తెలియలేదు. మనసంతా కలచివేస్తోందతనికి!

పక్కన ఎవరో చేరి గునగునగా అంటున్నారు–"ఏయ్! వస్తావా?" అంటూ. తిరిగి చూశాడు. మిల మిలా మెరుస్తోన్న లైటు వెలుగులో గమనిం చాడు. దట్టంగా పౌడరు వేసుకొని వుందామె. బొడ్డు కిందికి చీర కట్టుతో, నవ్వుతూ రాసు కుంటూ అడిగింది చందూని ఆమె "రూమెక్కడ?" అంటూ.

నవ్వొచ్చింది చందుకు. పొట్ట కోసం తిప్పలు ఇలా వుంటాయి కాబోలు రేపటి నుంచి తను ఎన్ని అవస్తలు పడాలో? అక్కడి నుంచి కదులుతూన్న అతణ్ణి చూసి "హు! వీడిలో చలనమే లేదు. అనుమానమే?" అంటూ ఏదో గొణుక్కుంటూ వెళ్తోంది. ఆవిడ మాటలు వినే ధ్యాస లేదతనికి.

ఆ రాత్రంతా నిద్ర పట్టక జాగారం చేశాడు చందు.

తెల్లవారింది. ఒక హోటల్ ముందు నిలబ డ్డాడు. రాత్రంతా నిద్ర లేనందువల్ల అతని కళ్ళు ఎర్రగా వున్నాయి.

"సార్! ఏదేని పనిప్పించగలరా?" ప్రాధేయ పూర్వకంగా అడిగాడు హోటల్ ప్రొప్రైటర్ని.

"గతంలో ఏమి చేసేవాడివి?" కళ్ళద్దాల్లోంచి తీక్షణంగా చూస్తూ అడిగాడాయన.

"ఏమీ చేయలేదు సార్! చిన్నప్పుడే జైలుకెళ్ళాను. నిన్ననే విడుదల చేశారు. నాకెవరూ లేరు. ఎలా



**కొత్తవాళ్ళని ఆకర్షిస్తోన్న రేఖ**

ఇప్పటికీ తన గ్లామర్ని రహస్యంగా కాపాడుకుంటూ వస్తున్న రేఖ పాత పరిచయాలని జాగ్రత్తగా మెయిన్టైన్ చేస్తూనే క్రొత్త కుర్రాళ్లకి కూడా లైనేస్తోంది. ప్రస్తుతం తాజాగా టి.వి కమేడియన్ సాజిద్ఖాన్ని పొగడ్తలతో ముంచి ముగ్గులోకి లాగడానికి ప్రయత్నిస్తోంది. సాజిద్ కూడా ఈ రకంగానైనా పేరు వస్తుంది కదా అని ఎగరేసుకుంటూ రెడీ అయిపోతున్నాడు.

బ్రతకాలో తెలియడం లేదు".

వింతగా చూశాడు ప్రొప్రయిటర్ చందూని.

"ఆహా! ఏం నిజాయితీగా చెప్పావురా! హరి శ్చంద్రుని తమ్ముడివిరా! జైలు నుంచి వచ్చావా? ఎందుకొచ్చావ్రా? అక్కడే వుండకపోయావా?" అంటూ "రేయ్ వీడ్నిక్కడ నుంచి పంపెయ్యండిరా! ఈ బద్మాష్ గాడు ఏ దొంగో, హంతకుడో! పోబే!" కౌంటర్ నుంచి వస్తూ కేకలు వేయసాగాడాయన.

అక్కణ్ణుంచి కదిలాడు చందు. 'నిజమే! అబద్ధమాడి బతకాలి కాబోలు ఈ సమాజంలో. ఎందరో వ్యక్తులు పని కోసం హోటళ్ళలో, థియేటర్లలో, ఫుట్పాత్ల మీద షాపులలో ఎన్నో విధాలుగా దేబిరించడం చూశాడు. పిక్ పాకెట్ రాయుళ్ళు, వాళ్ళను తరిమే పోలీసులు, గూండాలు, వారికి 'సలామ్'కొట్టే పోలీసులూ...ఎందరో..ఎందరో... పొట్ట కూటికోసం అలమటించే అన్నార్తులు. వారి మీద జులుం ప్రదర్శించే మదాంధులు.

ఓ వారంలోనే ఈ సమాజపు రీతి అర్థమయింది చందుకు. బయటి ప్రపంచంలో బతకడం ఎంత కష్టమో! 'నా' అన్నవాళ్ళు లేని తనకు ఎందుకు ఈ తపన? భార్యా, బిడ్డల్ని పోషించుకోవడం కోసం ఎందరో, ఎన్నో విధాలుగా.. ఉరుకులు పరుగులతో కొందరు, తమ పొట్ట కోసం మరొకరి పొట్ట కొడ్తూ కొందరు, వంచనతో, ఆత్మ వంచనతో మరి కొందరు..మెరిసే సంఘం మేలిమి వర్ణంగా బట్టబయలైనట్టనిపించింది చందుకు.

జేబులు తడుముకున్నాడు. వచ్చేటప్పుడు జైల్లో తనకిచ్చిన కొద్ది మొత్తం కొద్ది కొద్దిగా హరించు కుపోతుంది. ఒక కార్డు తగిలింది చేతికి. అది జైలరు సత్య నారాయణ గారి ఇంటి చిరునామా!

వచ్చేటప్పుడాయన–"నువ్వెక్కడున్నా సెటిలయ్యాక, నన్నొక్కసారి కలిస్తే నాకానందం కలిగించినవాడి వుతావు" అని.

'హు! సెటిలవ్వటం..ఆనందం.. ఈ ముసుగులో దూరి గుద్దులాడటం ఇక తన వల్ల కాదు' అను కుంటూ జైలరు ఇంటి చిరునామా వెదికీ వెదికీ అతి కష్టం మీద దొరకబుచ్చుకున్నాడు.

ఇంట్లోనే వున్నాడాయన.

"సార్!" అంటూ పిలిచాడు.

"ఎవరూ?" అంటూ చూసి "ఓ చందూ! రావోయ్, రా! బాగున్నావా? ఎక్కడున్నావ్? ఏం చేస్తున్నావ్?" ఉక్కిరి బిక్కిరిగా ప్రశ్నలు వేస్తూ లోనికి తీసుకెళ్ళాడు సత్య నారాయణ.

"సార్! నన్ను మళ్ళీ జైలుకు తీసుకెళ్ళండి!" తలొంచుకుని అన్నాడు చందు.

"ఏయ్! పిచ్చెక్కిందా? బయటి ప్రపంచంలో హాయిగా బతకక.." అంటోన్న ఆయన మాటలను మధ్యలోనే కట్ చేస్తూ–

" హు!ఏం చెప్పాలి సార్ బయటి ప్రపంచంలో హాయి! నావల్ల కాదు సార్! నాకు జైలు జీవితమే బాగుంది. ఒంటరి వాణ్ణి" బేలగా అన్నాడు.

"జైలుకు రావాలంటే నేరం చేయాలి. నీ శిక్ష పూర్తయింది. విడుదలయ్యావ్" అంటోన్న జైలరు మాటలు ఇక వినదల్చుకోలేదు చందు.

"నేరం చేసినవారే జైలుకు" అన్న ఆయన మాటలే వినిపిస్తున్నాయి చందుకు.

అప్పుడే అక్కడ ఆగిన సిటీ బస్సు ఎక్కాడు. ఎవరి జేబు బరువుగా వుందో చూశాడు. చప్పున ఒకతని జేబులో చేయి పెట్టాడు. అతను వెంటనే ఉలిక్కిపడి విషయాన్ని అర్థం చేసుకుని "దొంగ! దొంగ" అంటూ అరవసాగాడు. డ్రైవరు సడన్ బ్రేకు వేశాడు.

చుట్టూ మూగిన జనం చందు వంటిపై దెబ్బలు వేయసాగారు. అందులో ఒకతను "పోలీసులకు అప్పజెప్పాలా ఇటువంటి ..కొడుకులను" అంటూ తిట్టసాగాడు. ఆ దెబ్బలు భరిస్తూనే పోలీసుల రాక కోసం ఎదురు చూడసాగాడు చందు ఎంతో ఆశగా!